
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 146 | సోమవారం 21 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-


# పేద ప్రజల సంక్షేమమే లక్ష్యం

## కుప్పంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అంకుశం ప్రతినిధి చిత్తూర్ సెప్టెంబర్ 21**

రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలని నిరంతరం పనిచేస్తున్నామని ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే తన లక్ష్యమని అందుకోసం పనిచేస్తూనే ఉంటానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు కుప్పంలో సీఎం చంద్రబాబు సోమవారం పర్యటించి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కుప్పంలో రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్డీఓ, ఏఎస్పీ కార్యాలయాలకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి. రూ.3.30 కోట్ల వ్యయంతో నిర్మించిన సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్, మెటీరియల్ రికవరీ సెంటర్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు. 10 ఎకరాల విస్తీర్ణంలో రూ.2.70 కోట్లతో చేపట్టనున్న మల్లనూర్ జూనియర్ కాలేజి పనులకు భూమిపూజ చేసిన ముఖ్యమంత్రి. కుప్పం మున్సిపాలిటీ లో రూ.38 కోట్ల విలువైన ప్రభుత్వ పనులకు శంకుస్థాపన చేసిన సీఎం. వ్యవసాయ ఫీడర్ల కోసం 15 మెగావాట్ల పీఎం కుసుమ్ - మిగతా2లో











## టీచర్లపై దాడి నిందితులను

# వదిలిపెట్టం

- మంత్రి లోకేశ్ మాస్ వార్నింగ్
- స్పోర్ట్స్ కోటా టీచర్లపై దాడికి దిగారంటూ లోకేశ్ ఆగ్రహం
- దైవం వంటి గురువులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలుంటాయి
- దేశానికి వన్నె తెచ్చిన క్రీడాకారులను జగన్ అవమానిస్తున్నారని ఆరోపణ
- రౌడీ షీటర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను టీచర్లపైకి ఉసిగొల్పారని విమర్శ

## నారా లోకేష్ పర్యటనకు

# రాప్తాడు సర్వం సిద్ధం

ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాల ఆవిష్కరణ, కార్యకర్తల సమావేశం

రాప్తాడులో భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన పరిటాల శ్రీరామ్

పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన శ్రీనివాస్ రెడ్డి, పరిటాల సునీత, పార్థసారథి, రాజు, శ్రీరామ్





**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 21**

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ రాప్తాడు పర్యటనకు ఏర్పాట్లన్నీ సిద్ధమయ్యాయి. మంగళవారం రోజు మంత్రి నారా లోకేష్ రాప్తాడుకు రానున్న నేపథ్యంలో... ఈ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు భారీ స్థాయిలో నిర్వహించారు. - మిగతా2లో

## బంగాళాఖాతంలో

# అల్పపీడనం

## ఏపీలో భారీ వర్షాలకు అవకాశం

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 21):**

తూర్పుమధ్య అనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలో స్పష్టమైన అల్పపీడనం ఏర్పడింది. 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం. ఆ తదుపరి 24 గంటలకు పశ్చిమమధ్య బంగాళాఖాతంలో తీవ్రవాయుగుండంగా బలోపేతం. బుధవారం ఉదయానికి దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం :ప్రఖర్ జైన్, ఎండీ,విపత్తుల నిర్వహణ సంస్థ దీని ప్రభావంతో మంగళవారం చెదురుమదురుగా భారీ వర్షాలు. బుధ, గురువారాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఇవాళ అల్లూరి, పోలవరం, నంద్యాల, కడప జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు. మిగతా జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు. కోస్తా తీరం వెంబడి 50-60కిమీ వేగంతో ఈదురుగాలులు. ప్రజలు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. సముద్రం తీవ్ర అల్లకల్లోలంగా ఉంటుంది. మత్స్యకారులు వేటకు వెళ్ళరాదనీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు.



## రాష్ట్రవ్యాప్తంగా చెరువుల

# ఆధునికీకరణ

- మైసమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పవన్ కల్యాణ్
- పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన
- ఫకృద్దీన్ పాలెంలో సుందరీకరించిన చెరువు ప్రారంభం



## ఎమ్మార్వో కార్యాలయం ఎదుట సిపిఐ దీక్షలు ...

**మద్దతు తెలిపిన సిపిఎం కాంగ్రెస్ ఆమ్ ఆద్మీ ఆర్ సిపిఐ పార్టీలు సంఘీభావం తెలిపాయి....**



**అంకుశం న్యూస్,అనంతపురం,సెప్టెంబర్ : 21** అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట కరువు సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షలకు సిపిఎం, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ, ఆర్ సి పి ఐ పార్టీలు సంఘీభావం తెలిపాయి.
ఈ సందర్భంగా సిపిఐ రాయదుర్గం నియోజకవర్గ కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఎల్ నినో కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని, దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పంటలు లేవు, సాగునీరు అందడం లేదు, తాగునీరు కూడా దొరకడం లేదని, బోరు బావుల కింద వేసిన పంటలు సైతం ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే అత్యధిక కరువు ప్రాంతం నమోదయ్యే రెండవ జిల్లాగా ఉన్న అనంతపురం జిల్లాను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని విమర్శించారు. పశువులకు దాణా లేదని, రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.తక్షణమే ప్రభుత్వాలు స్పందించి బ్యాంకుల్లో ఉన్న రైతు రుణాలను పూర్తిగా మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని, కరువు ప్రాంత విద్యార్థుల ఫీజులను పూర్తిగా మాఫీ చేయాలని, యువతను ఆదుకోవాలని, రైతులకు తాగునీరు, సాగునీరు అందించాలని, పశువులకు దాణా సరఫరా చేయాలని, కరువు ప్రాంతంలో ఉపాధి హామీ పనులను మరో 100 రోజులు పెంచి రోజుకు రూ.500 చొప్పున కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం సిపిఐ పార్టీ తలపెట్టిన దీక్షల్లో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు అనిల్ కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ అనంతపురం జిల్లా కన్వీనర్ వెంకటరమణబాబు, ఆర్ సి పి ఐ పార్టీ నాయకులు ఆంజనేయులు పాల్గొని మద్దతు తెలుపుతూ రైతు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిప్పేస్వామి, రవీంద్ర, దుర్గన్న, నాంజప్ప, జిత్తు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సిపిఎం, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ, ఆర్ సి పి ఐ పార్టీల నాయకుల బృందం పాల్గొంది.

## సత్యసాయి జిల్లాలో వినూత్నంగా 'పోషణ్ మాహ్' వేడుకలు

**మునగాకు బొకేలతో అధికారుల అవగాహన**

**అంకుశం న్యూస్ పుట్టపర్తి,సెప్టెంబర్, 21:** సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి పట్టణంలోని రెవెన్యూ భవన్, పీజీఆర్ఎస్ హాల్‌లో సత్యసాయి జిల్లాలో సెప్టెంబర్ 'పోషణ్ మాహ్' వేడుకల్లో భాగంగా నేటి సమాజంలో ప్రజలు క్రమంగా మరచిపోతున్న అత్యంత విలువైన మునగాకు యొక్క ఆరోగ్య ప్రయోజనాలను తెలియజేస్తూ, జిల్లా కలెక్టర్ మరియు ఇతర జిల్లా అధికారులు వినూత్నంగా మునగాకును బోకే రూపములో ప్రజలకు అందజేశారు.




సెప్టెంబర్ నెలను పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'పోషణ్ మాహ్' (పోషకాహార మాసోత్సవం) కార్యక్రమాలు శరవేగంగా సాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా నేటి ఆధునిక సమాజంలో ప్రజలు క్రమంగా మరచిపోతున్న అత్యంత విలువైన, సాంప్రదాయ పోషకాహారమైన మునగాకు విశిష్టతను చాటిచెప్పేందుకు జిల్లా యంత్రాంగం ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.సాధారణంగా సన్మానాలు, శుభాకాంక్షలు తెలిపే సమయంలో ఇచ్చే పూల బొకేలకు భిన్నంగా, జిల్లా కలెక్టర్ మరియు ఇతర ముఖ్య అధికారులు "మునగాకు బొకేలను" తయారుచేయించి, ప్రజాప్రతినిధులు మరియు ప్రజలకు అందజేస్తూ ప్రత్యేక అవగాహన కల్పించారు. సమాజంలో ముఖ్యంగా మహిళలు, కౌమారదశలో ఉన్న బాలికలు మరియు పిల్లల్లో రక్తహీనత పెద్ద సమస్యగా మారింది. దీనికి మునగాకు దివ్యౌషధమని, క్రమం తప్పకుండా తీసుకుంటే రక్తహీనతను పూర్తిగా నివారించవచ్చని అధికారులు తెలిపారు.మునగాకులో శరీరానికి కావలసిన క్యాల్షియం, ఐరన్, విటమిన్-ఎ, విటమిన్-సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఎముకల దృఢత్వానికి, కంటి చూపు మెరుగుపడటానికి ఇది ఎంతగానో తోడ్పడుతుంది.మన ఇంటి ఆవరణలోనే సులభంగా లభించే మునగాకును ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో క్రమం తప్పకుండా భాగం చేసుకోవాలని, నిత్య జీవితంలో దీనిని తక్కువగా అంచనా వేయకుండా ప్రతిరోజూ వినియోగించుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మునగాకు మరియు ఇతర ఆకుకూరల వినియోగంపై అవగాహన పెంచాలని ఆదేశించారు. ఈ వినూత్న అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ,ఆర్డీఓ తో పాటు ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్,సంబంధిత శాఖల అధికారులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

సోలార్ ప్రాజెక్టులను ప్రారంభించిన చంద్రబాబు.కార్యక్రమానికి హాజరైన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. చంద్రబాబు నాయుడు ప్రజలతో నేరుగా మాట్లాడారు ప్రజలు మాట్లాడుతూ మీ పాలనలో అద్భుతంగా సంక్షేమం కొనసాగుతున్నదని అన్ని పథకాలు నేరుగా అందుతున్నాయని లబ్ధిదారులు అన్నారు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కుప్పం చంద్రబాబు పర్యటంలో తరలివచ్చారు గత పర్యటనలకు భిన్నంగా చంద్రబాబునాయుడు కుప్పం పర్యటన కొనసాగింది నిత్యం ప్రజలతో మమేకమవుతూ చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పార్టీ కార్యకర్తలకు నాయకులతో మాట్లాడుతూ వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు అక్కడే ఉన్న అధికారులకు పార్టీ నాయకులకి కార్యకర్తలకు వెంటనే సహాయం చేయాలని చంద్రబాబు ఆదేశించారు

## టీచర్లపై దాడి నిందితులను వదిలిపెట్టం..

విజయవాడలో స్పోర్ట్స్ కోటా డీఎస్సీ-2025 టీచర్లపై దాడికి వైసీపీ ముఠాలు దాడికి దిగాయంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీపై తీవ్ర ఆరోపణలు చేస్తూ 'ఎక్స్'లో పోస్టు చేశారు. క్రీడాకారులుగా దేశానికి పేరు తీసుకొచ్చిన వారికి అన్యాయం చేయడం సరికాదని అన్నారు. దైవంలా భావించే టీచర్లపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్పోర్ట్స్ కోటాలో అవకతవకలు జరిగాయంటూ ఫేక్ ఆరోపణలు చేసినప్పుడే జగన్ దుర్బుద్ధి బయటపడిందని లోకేశ్ విమర్శించారు. క్రీడల్లో ప్రతిభ చూపించి టీచర్ ఉద్యోగాలు సాధించిన వారిని వైసీపీ అవమానిస్తోందని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలంటూ స్పోర్ట్స్ కోటా డీఎస్సీ-2025 టీచర్లు విజయవాడ శాప్ కార్యాలయం వద్ద అధికారులను కలిశారని లోకేశ్ తెలిపారు. ఈ సమయంలో వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు టీచర్లపై దాడికి దిగారని ఆరోపించారు. రౌడీ షీటర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను టీచర్లపైకి ఉసిగొల్పారని లోకేశ్ ఆరోపించారు. గురువులపై రాడ్లు, కర్రలతో దాడి చేయడం దారుణమని అన్నారు. టీచర్లపై దాడి చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని లోకేశ్ స్పష్టం చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, టీచర్ల జోలికి వైసీపీ రావడం మానుకోవాలని సూచించారు.

## ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో పీజీఆర్ఎస్ నిర్వహణ - - 12 అర్జీల స్వీకరణ



**అంకుశం న్యూస్ ధర్మవరం, సెప్టెంబర్ 21** ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (గ్రా+=ా) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి మొత్తం 12 ఫిర్యాదులు/అర్జీలు స్వీకరించారు. వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 6 అర్జీలు స్వీకరించగా, ప్రధానంగా =ా= (రికార్డ్ ఆఫ్ రైట్స్) అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. సర్వే, సెటిల్‌మెంట్ ఒ ల్యాండ్ రికార్డ్స్ శాఖకు సంబంధించి 4 అర్జీలు అందగా, భూమి విస్తీర్ణంలో వ్యత్యాసాలు, దారుల వివాదాలు, జాయింట్ ఖాతాల విభజన వంటి అంశాలు ఉన్నాయి. ఇతర శాఖలకు సంబంధించి పెన్షన్, విద్య తదితర అంశాలపై 2 అర్జీలు అందాయి. మండలాల వారీగా బత్తలపల్లి నుంచి 1, చెన్నేకొత్తపల్లి నుంచి 1, ధర్మవరం నుంచి 5, కనగానపల్లి నుంచి 2, రామగిరి నుంచి 2, తాడిమర్రి నుంచి 1 అర్జీ స్వీకరించారు. ముదిగుబ్బ మండలం నుంచి ఈ రోజు ఎటువంటి అర్జీ నమోదు కాలేదు. ప్రజలు తమ సమస్యలను పీజీఆర్ఎస్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని, అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ సూచించారు.

## నారా లోకేష్ పర్యటనను జయప్రదం చేయాలి:



**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 21** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ నెల 22న రాప్తాడు మండల పర్యటనకు రానున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో సన్నాహక కార్యక్రమాలు చేపట్టాయి. ఇందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీత తనయుడు, ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళిల నాయకత్వంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని వీధుల నుండి జాతీయ రహదారి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్, ధర్మవరం మురళిలు మాట్లాడుతూ ఐటీ, విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ చేపడుతున్న పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి టిడిపి కార్యకర్త, నాయకుడు ఉత్సాహంగా భాగస్వాములై ఈ పర్యటనను ఘన విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు. ర్యాలీ పొడవునా పార్టీ జెండాలు చేతబూని, లోకేష్ రాకను పురస్కరించుకుని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఉత్సాహభరిత వాతావరణాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నారా లోకేష్ పర్యటనకు రాప్తాడు సర్వం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో గత వారం రోజులపాటు ఎంతో శ్రమించి ఏర్పాట్లను పూర్తి చేశారు. మంగళవారం ఉదయం ముందుగా నారా లోకేష్ రాప్తాడుకు చేరుకోగానే వేలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ రూపకర్త విశ్వవిఖ్యాత ఎన్టీఆర్ విగ్రహంతో పాటు మాజీ మంత్రి పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాలను ఆవిష్కరించనున్నారు. ఆ తర్వాత నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం కానున్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రం మొత్తం పసుపు మయంగా మారింది. లోకేష్ పర్యటన ఏర్పాట్లను ఉమ్మడి అనంతపురం జిల్లా జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి, సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు, ఎమ్మెల్యే పరిటాల సునీత, హిందూపురం ఎంపీ పార్థసారథి, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ ఇతర నాయకులతో కలసి పరిశీలించారు. విగ్రహాలు ఏర్పాటు చేసిన స్థలాన్ని, కార్యకర్తల సమావేశ స్థలాన్ని, భోజన ఏర్పాట్లు, పార్కింగ్ వంటి అన్ని అంశాలను వారు పరిశీలించారు. సోమవారం సాయంత్రం పరిటాల శ్రీరామ్ తెలుగుదేశం పార్టీ శ్రేణులతో రాప్తాడులో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జై నారా లోకేష్, జై తెలుగుదేశం అన్న నినాదాలతో రాప్తాడు మారుమ్రోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ రాక కోసం నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త ఎదురుచూస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ పరిటాల రవి విగ్రహాల ఆవిష్కరణకు హాజరు కావాలని ఎంతో ఉత్సాహంగా ఉన్నారన్నారు. ఇప్పటికే ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని ముందుగా ర్యాలీ నిర్వహిస్తారని ఆ తర్వాత విగ్రహాల ఆవిష్కరణ ఉంటుందని చెప్పారు. కార్యకర్తలతో కూడా సమావేశమై వారిని ఉద్దేశించి మాట్లాడుతారని అన్నారు. ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అద్భుతంగా పనిచేస్తోందని అన్నారు. ఆయన ఆధ్వర్యంలో లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా తొలిసారిగా ఆయన రాప్తాడు రానున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ఇది ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని చెప్పారు. జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలిసారి రాప్తాడుకు వస్తున్నారని చెప్పారు. ఈయన పర్యటనకు సంబంధించి ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 100% విజయం సాధించే విధంగా మంత్రి నారా లోకేష్ దిశా నిర్దేశం చేయనున్నారని చెప్పారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఈ విగ్రహాల ఆవిష్కరణకు మంత్రి నారా లోకేష్ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఈ విగ్రహాల ఏర్పాటు జరుగుతుందన్నారు. ఇది నా కార్యక్రమంగా ప్రతి ఒక్క కార్యకర్త భావిస్తున్నారని.. వేలాదిగా ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారని చెప్పారు....

## వైసీపీ నేతలది రౌడీయిజం..

విజయవాడలోని 'శాప్' కార్యాలయం వద్ద ఉపాధ్యాయులపై దాడికి యత్నించడం హేయమైన చర్య అని ఏపీ క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. వైసీపీ నేతలు జోగి రమేశ్, దేవినేని అవినాశ్ తదితరులు గుంపులుగా వచ్చి ప్రభుత్వ కార్యాలయంపై రాళ్లు, కోడిగుడ్లతో దాడి చేయడం దారుణమని అన్నారు. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన, వైసీపీ నేతల తీరును తప్పుపట్టారు.
డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులపై దాడికి యత్నించడం, ప్రభుత్వ కార్యాలయాన్ని చుట్టుముట్టడం అప్రజాస్వామికమని మంత్రి విమర్శించారు. కష్టపడి ఉద్యోగాలు సంపాదించుకున్న క్రీడాకారులను, ఉపాధ్యాయులను అవమానించడం సరికాదన్నారు. సమస్యలుంటే శాంతియుతంగా పరిష్కరించుకోవాలి గానీ, ఇలా ఉద్రిక్తతలు సృష్టించడం తగదని హితవు పలికారు. ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. ఉపాధ్యాయుల ఆత్మగౌరవం విషయంలో వైసీపీ నేతలు ఎలా ప్రవర్తించారనేది ఆ పార్టీకే వదిలేస్తున్నామని వ్యాఖ్యానించారు. కాగా, శాప్ కార్యాలయం వద్ద మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులు, వైసీపీ నేతల మధ్య నినాదాలతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

## చట్ట పరిధిలో న్యాయం చేయాలి

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**జిల్లా పోలీస్ పిజిఆర్ఎస్'లో 129 అర్జీలు**



**అంకుశం క్రైమ్ న్యూస్ సెప్టెంబర్ 21** బాధితులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలనిప్రజాసమస్యల పరిష్కారానికే పోలీసు యంత్రాంగం తొలిప్రాధాన్యం ఇస్తుందని లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన 'పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టం' (గ్రా+=ా) కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మొత్తం 129 అర్జీలు నమోదయ్యాయి. అనంతరం లిఎస్పీ జగదీష్ మాట్లాడుతూ... పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదునూ చట్టపరిధిలో సమగ్రంగా విచారించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బాధితులకు వేగంగా, పారదర్శకంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కుటుంబ తగాదాలు, తదితర పిటీషన్లకు సంబంధించిన అర్జీలపై వెంటనే స్పందించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ?ఈ కార్యక్రమంలో లిజిల్లా ఎస్పీ జగదీష్ తో పాటు అనంతపురం అర్బన్ డీఎస్పీ ఎం.చంద్రశేఖర్ పిటీషన్లు స్వీకరించారు. ఇస్కాన్ సంస్థ ద్వారా పిజిఆర్ఎస్ కు విచ్చేసిన పిటీషనర్లు, వారి సహాయకులకు ఉచితంగా భోజనం అందించారు.

## పలువురు కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సత్తి



తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్: అనపర్తి మండలం దుప్పలపూడి గ్రామంలో ఇటీవల మరణించిన కందికట్ల దుర్గయ్య కుటుంబ సభ్యులను, ఇదే మండలం రామవరం గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురైన కర్రి సత్య నారాయణ రెడ్డిని, కొవ్వూరి సత్తిరెడ్డిని, నల్లమిల్లి ఆదినారాయణ రెడ్డి (మనుసూబు గారి అబ్బాయి)ని, చేతికి సర్జరీ చేయించుకున్న నేల పాపారావుని,చేతికి సర్జరీ చేయించుకున్న కొవ్వూరి త్రినాథ్ రెడ్డి (మందుల షాపు) గారి చిన్న కోడలు కొవ్వూరి పద్మని అనారోగ్యానికి గురైన కొవ్వూరి చంద్రారెడ్డిని, తేతల సత్తిరెడ్డి కుమారుడు వీర్రెడ్డి ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను, కుతుకులూరు గ్రామంలో నల్లమిల్లి రామారెడ్డి భార్య విజయలక్ష్మి ఇటీవల మరణించారు. ఆమె కుటుంబ సభ్యులను, తేతల ధనరెడ్డి కుమారుడు వెంకటరెడ్డి ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను, ఇటీవల మరణించిన సత్తి సూర్రెడ్డి కుటుంబ సభ్యులను,అన్నం పేట వీధి నందు ఇటీవల మరణించిన నూలు భ్రమరాంబ కుటుంబ సభ్యులను, బిక్కవోలు మండలం మెల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన బచ్చుల పాపారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఈ కార్యక్రమాలలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వైయస్ఆర్ సిపి జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, నల్లమిల్లి వెంకటరెడ్డి,కుతుకులూరుమాజీ ఉపసర్పంచ్ సబ్బెళ్ళ నాగిరెడ్డి, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు పడాల దుర్గారెడ్డి (ఆర్కె), మాజీ వార్డు సభ్యులు,వాడ్రేవు చంద్రశేఖర్, నందికోళ్ల శ్రీను, నాగారపు శేషారావు, వల్లభశెట్టి శ్రీను, చిలకమర్తి శ్రీను, వోగిరెడ్డి శ్రీను, బిక్కవోలు మండలకన్వీనర్ వస్సే సత్యనారాయణ, కొమ్మ లక్ష్మీనారాయణ, బచ్చుల డేవిడ్ రాజు, బచ్చుల గంగారావు, మర్రె బుల్లియ, కోన రాంబాబు, సేవ ముత్యాలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఘనంగా గురజాడ అప్పారావు జయంతి వేడుకలు- పాల్గొన్న ఎమ్మెల్యే




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 21:** ప్రముఖ తెలుగు రచయిత గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి అని, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారుల్లో ఒకరని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం అనపర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సంఘసంస్కర్త, ప్రముఖ రచయిత గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మండ రామకృష్ణారెడ్డి, తహసిల్దార్ అనిల్ కుమార్, ప్రేమ్ కుమార్,కూటమి నేతలు పాల్గొన్నారు.

## 42 వార్డులో త్రాగు నీటి సౌకర్యం ఏర్పాటు

**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 21** ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్న గారి ఆదేశాల మేరకు, 42 వ వార్డ్ రాజేందర్ నగర్ లో వాటర్ సమస్య ఉండడం వలన వాటర్ రాకపోవడంతో వార్డు ప్రజలు,42 వార్డు ఇంచార్జ్ ముత్తుకూరు బీబీ గారి దృష్టికి రావడంతో అధికారులతో మాట్లాడి వాటర్ ట్యాంకులను తెప్పించడం జరిగింది



# చిన్నారి వైద్యానికి మానవత్వం అందుకున్న మంత్రి సుభాష్

**అరుదైన బ్లడ్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న మహిశ్రీకి ఆర్థిక సాయం**

**"నేనున్నా" అంటూ తల్లిదండ్రులకు భరోసా ఇచ్చిన మంత్రి సుభాష్**



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 21:** అరుదైన బ్లడ్ ఇన్ఫెక్షన్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారి వైద్యానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మానవతా దృక్పథంతో అండగా నిలిచారు. పేద కుటుంబానికి చెందిన చిన్నారి వైద్యానికి అవసరమైన రెండు ఖరీదైన ఇంజక్షన్లను సమకూర్చి, ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు మానసిక ధైర్యాన్ని అందించారు. రామచంద్రపురం రూరల్ మండలం అన్నయ్యపేటకు చెందిన దవల వెంకటేశ్వరరావు, కరుణ జ్యోతి దంపతుల కుమార్తె మహిశ్రీ అరుదైన బ్లడ్ ఇన్ఫెక్షన్ వ్యాధితో బాధపడుతోంది. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన వైద్యులు చికిత్సలో భాగంగా ప్రతినెల రెండు ఖరీదైన ఇంజక్షన్లు అవసరమని సూచించారు. ఒక్కో ఇంజక్షన్ సుమారు రూ.22 వేల వరకు ఖర్చవుతుండటంతో, పేద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని, చిన్నారి పరిస్థితిని కూటమి పార్టీ నాయకులు సలాది శ్రీను ద్వారా తెలుసుకున్న మంత్రి వాసంశెట్టి సుభాష్ వెంటనే స్పందించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని మానవతా కోణంలో అర్థం చేసుకుని, తన వంతు సహాయం చేయాలని ముందుకొచ్చారు. వైద్యానికి అవసరమైన రెండు ఇంజక్షన్లను 44 వేలుతో కొనుగోలు చేసి చిన్నారి కుటుంబానికి అందించారు. అంతేకాకుండా, భవిష్యత్తులో కూడా వైద్యానికి అవసరమైన సహాయం అందిస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. "ఆందోళన చెందవద్దు.. నేనున్నాను" అంటూ చిన్నారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి, వారి కష్టకాలంలో అండగా నిలుస్తూ ఆపదలో ఉన్న కుటుంబాలకు కేవలం ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, వారి బాధను తన బాధగా భావించి, వారికి మానసిక ధైర్యాన్ని కల్పించడం మంత్రి సుభాష్ సేవా దృక్పథానికి నిదర్శనమని కూటమి పార్టీ నాయకులు పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి పట్ల మంత్రి సుభాష్ చూపిన మానవత్వం, ఆప్యాయత, సేవాభావం పట్ల మహిశ్రీ తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచి, తమ చిన్నారి వైద్యానికి సహాయం చేసిన మంత్రి సుభాష్‌ను వారు అభినందించారు. మంత్రి సుభాష్ వెంట జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పెంకే సాంబశివరావు, సలాది శ్రీను తదితరులు ఉన్నారు.

## జిల్లాకు వస్తున్న మంత్రి లోకేష్ రైతులను కరువు నుంచి కాపాడాలి

-అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించండి

-సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున డిమాండ్




**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 21** నేడు అనంతపురం జిల్లాకు వస్తున్న విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కరువు పరిస్థితిని చూసి రైతులను ఆదుకోవాలని, అనంతపురం జిల్లాను తక్షణమే కరువు ప్రాంతంగా ప్రకటించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున డిమాండ్ చేశారు. రాప్తాడు మండల పరిధిలోని ధర్మవరం-పంగల్ రోడ్డులో సీపీఐ, సీపీఎం, వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభమైన కరువు దీక్షల్లో ఆయన మాట్లాడారు. గత 50-60 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక భూగర్భ జలాలు అట్టడుగుకు పడిపోయి బోర్లు ఎండిపోయాయని, దీనివల్ల వేరుశనగ, కంది, మొక్కజొన్న వంటి పంటలతో పాటు మామిడి, చీని, దానిమ్మ, టమోటా తోటలు దెబ్బతిని రైతులు లక్షలాది రూపాయల పెట్టుబడులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీశైలం, తుంగభద్రలో నీళ్లు ఉన్నా స్థానిక చెరువులకు ఇవ్వకుండా మళ్లించడాన్ని తప్పుపడుతూ, నేడు జిల్లా పర్యటనకు వస్తున్న మంత్రి లోకేష్ కేవలం విగ్రహావిష్కరణలు, పార్టీ సమావేశాలకే పరిమితం కాకుండా గంగలకుంట, రాప్తాడు ప్రాంతాల్లో ఎండిపోయిన పంటలను స్వయంగా పరిశీలించి రైతుల కష్టాలను చవిచూడాలని సూచించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎండిపోయిన సాధారణ పంటలకు ఎకరానికి రూ.50,000, ఉద్యాన తోటలకు రూ.1,00,000 నష్టపరిహారం చెల్లించాలని, తెలంగాణ, తమిళనాడు తరహాలోనే అనంతపురం రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉచిత పశు గ్రాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, చెరువులను నింపి తాగునీటి ఎద్దడి తీర్చాలని, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి జిల్లాను జాతీయ విపత్తు ప్రాంతంగా ప్రకటించాలని కోరారు.. రైతులెవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కలిసి పోరాడి సమస్యలను సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మాజీ వైస్ ఎంపీపీ రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే నాగరాజు, వైసీపీ కన్వీనర్ సాకే వెంకటేష్, యూత్ కన్వీనర్ విశ్వనాథరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి పోతలయ్య, సుబ్బిరెడ్డి, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చలపతి, వైసిపి చిరుతల నాగేంద్ర, సిపిఐ నల్లప్ప, పెద్దన్న, రసూల్, లింగమయ్య, ఆదినారాయణ, మల్లన్న, చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక పరివర్తనకు కృషి చేసిన మహాకవి గురజాడ

--యూజేఎఫ్ అధ్యక్షులు డా. ఎం. ఆర్. ఎన్. వర్మ



**అంకుశం న్యూస్ విశాఖపట్నం, సెప్టెంబర్ 21** తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి గురజాడ అప్పారావు అని ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు డాక్టర్. ఎం. ఆర్. ఎన్. వర్మ అన్నారు. సోమవారం గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో గురజాడ అప్పారావు విగ్రహానికి పూలమాలవేసి ఆయన నివాళులర్పించారు. అనంతరం నరవ లోని అక్షయ పాఠశాలలో గురజాడ జయంతి ని ఘనంగా నిర్వహించారు. గురజాల అప్పారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం డా. ఎం. ఆర్. ఎన్. వర్మ మాట్లాడుతూ తన సాహిత్యము, నాటకాల ద్వారా మూఢ విశ్వాసాలను రూపుమాపిన అభ్యుదయవాది గురజాడ అని అన్నారు. సమాజంలో ప్రజలను చైతన్యపరిచి అందరికీ సమాన గౌరవం దక్కాలని తన రచనల ద్వారా చాటిచెప్పిన మహనీయులు గురజాడ అని పేర్కొంటూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎంతోమంది గొప్ప వ్యక్తులను ఉత్తరాంధ్ర గడ్డ అందించిందని, వారి జయంతి లను ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ.. సమాజాభివృద్ధికి వారు చేసిన కృషిని నేటి తరానికి తెలియజేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఆరాధన చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులు సాయి గురూజీ మాట్లాడుతూ సమాజంలో రుగ్మతలను తొలగించేందుకు కృషి చేసిన గురజాడ అప్పారావు గొప్ప దేశభక్తులని పేర్కొన్నారు. ఆలోచింపజేసే గురజాడ రచనలు ప్రజల్లో చైతన్యానికి, మంచి మార్పు తీసుకురావడానికి దోహ దపడ్డాయన్నారు. కార్యక్రమం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల్లో కొందరు మాట్లాడుతూ గురజాడ అప్పారావు గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో యూజేఎఫ్ ప్రతినిధులు డి. హరనాథ్, ఎస్ అరుణ్ కుమార్, కనకారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి మంత్రి సుభాష్ ప్రత్యేక దృష్టి

ప్రజా దర్బార్‌లో స్వయంగా అర్జీలు స్వీకరించిన మంత్రి



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 21:** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు చేపట్టడమే ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మొత్తం 33 అర్జీలు అందగా, వాటిని మంత్రి స్వయంగా పరిశీలించి అర్జీదారుల సమస్యలను ఓర్పుగా విని ప్రతి సమస్యను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని మంత్రి సుభాష్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు వ్యక్తిగత, సామాజిక, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించే వేదికగా ప్రజా దర్బార్ నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి న్యాయం జరిగేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు పాల్గొన్నారు.

## గోపేపల్లి లో ఆర్ఎంపి వైద్యుడు శివారెడ్డి మృతి.నివాళు లర్పించిన ఆర్.ఎం.పి నల్లమాడ యూనియన్ వైద్యులు.



**అంకుశం న్యూస్,నల్లమాడ,సెప్టెంబర్:21:** సత్యసాయి జిల్లా,నల్లమాడ మండలం గోపేపల్లి కి చెందిన ఆర్ఎంపీ వైద్యులు సంటిమాల శివారెడ్డి(76) కిడ్నీకి సంబంధించిన వ్యాధితో బాధపడుతూ 17వ తారీఖు పుట్టపర్తి సూపర్ హాస్పిటల్ చేర్పించారు.చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున ఉదయం 2.30 నిమిషాలకు మృతి చెందారు,అతనికి భార్య పద్మావతి,కుమారుడు అమర్నాథ్ రెడ్డి,కుమార్తె కలరు.మృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామమైన గోపే పల్లికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న నల్లమాడ ఆర్ఎంపి యూనియన్ నాయకులు శివారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,ఆర్.ఎం.పి యూనియన్ నాయకులు మోహన్ రెడ్డి,అబ్దుల్ రసూల్,మోతిలాల్ నాయక్,సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుకు శ్రీకారం ఎంఏఓ అబ్దుల్ హక్



**అంకుశం న్యూస్,నల్లమాడ,సెప్టెంబర్:21:** నల్లమాడ మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు ప్రత్యామ్నాయ పంట సాగు కింద 80% రాయితీతో ఉలవలు పంపిణీ చేయడం జరిగింది.ఇందుకుగాను అన్ని రైతు సేవ కేంద్రములలో ఈ ఉలవల పంపిణీ జరుగును అని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ తెలియజేశారు.ప్రతి రైతుకు ఒక ప్యాకెట్ 10 కేజీల వరకు ఇవ్వబడును కేజీ విత్తనం పూర్తి ధర 74 రూపాయలు సబ్సిడీ 80% సబ్సిడీతో పంపిణీ చేయబడునని వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి రంగాచారి,ఎంపీ ఓ రాధా,భాస్కర్ నాయక్ విజయ్ నాయక్,వి ఎస్ ఏ నారాయణస్వామి మండల టిడిపి నాయకులు,మైలే రామచంద్ర,హాస్పిటల్ డైరెక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు,కేశవ,నరసింహులు,రవి, రైతులు పాల్గొన్నారు.

## ఆశా పోస్ట్ కు దరఖాస్తు చేసుకోండి

**వైద్యాధికారి బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ సెప్టెంబర్ 21** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న బుక్కరాయసముద్రం నాలుగవ సచివాలయం పరిధిలో ఆశ కార్యకర్త పోస్టు నియామకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని వైద్యాధికారి తహే ర్నూశ తెలిపారు. జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. బుక్కరాయసముద్రం పంచాయతీ పరిధిలో ఉన్న వారు నోటిఫికేషన్ లో ఉన్న నియమ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవచ్చునని వైద్యాధికారి డాక్టర్ తహేరున్నిసా తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నోటీస్ బోర్డ్ లో వివరాలు తెలుసుకోవాలన్నారు . అప్లికేషన్ వేయుటకు 21.09.26 నుండి 24.09.2026 సాయంత్రం నాలుగు గంటల వరకు అవకాశం ఉన్నదన్నారు.

## ఎస్విఐటి కళాశాలలో పైథాన్ ప్రోగ్రామింగ్‌పై ఉచిత శిక్షణ



**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 21** హంపాపురం సమీపంలోని ?శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్విఐటి) ఇంజినీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఈసీఈ విద్యార్థులకు ఏపీఎస్ఎస్డీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరు రోజుల ఉచిత "పైథాన్ ప్రోగ్రామింగ్" శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్డీసీ శిక్షకురాలు కే. నర్మదామణి హాజరై విద్యార్థులకు పైథాన్ ప్రోగ్రామింగ్‌కు సంబంధించిన ప్రాథమిక అంశాలతో పాటు ప్రోగ్రామింగ్ నైపుణ్యాలపై ప్రాయోగిక అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ... ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థుల్లో పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వి.బీ.ఆర్. శర్మ, చైర్మన్ బీ.వీ. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నపూస రవీంద్రరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ వెన్నపూస రమాకాంత్ రెడ్డి, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.వీ. రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ ఏ. చంద్ర బాబు, అసిస్టెంట్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శివానీ, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారిని అభినందించారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుకు శ్రీకారం ఎంఏఓ అబ్దుల్ హక్



**అంకుశం న్యూస్,నల్లమాడ,సెప్టెంబర్:21:** నల్లమాడ మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు ప్రత్యామ్నాయ పంట సాగు కింద 80% రాయితీతో ఉలవలు పంపిణీ చేయడం జరిగింది.ఇందుకుగాను అన్ని రైతు సేవ కేంద్రములలో ఈ ఉలవల పంపిణీ జరుగును అని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ తెలియజేశారు.ప్రతి రైతుకు ఒక ప్యాకెట్ 10 కేజీల వరకు ఇవ్వబడును కేజీ విత్తనం పూర్తి ధర 74 రూపాయలు సబ్సిడీ 80% సబ్సిడీతో పంపిణీ చేయబడునని వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి రంగాచారి,ఎంపీ ఓ రాధా,భాస్కర్ నాయక్ విజయ్ నాయక్,వి ఎస్ ఏ నారాయణస్వామి మండల టిడిపి నాయకులు,మైలే రామచంద్ర,హాస్పిటల్ డైరెక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు,కేశవ,నరసింహులు,రవి, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ



**అంకుశం న్యూస్,అనంతపురం,సెప్టెంబర్:21:** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వన్ టౌన్ సీఐ కరుణాకర్ అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి సీఐ కరుణాకర్ తో శాంతి భద్రతల విషయంలో రాజీ పడకుండా పని చేయాలని సూచించారు.

## ఎయిడ్స్,టిబి నివారణకు కలిసికట్టుగా కృషి చేద్దాం




**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 21 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ,రీడ్స్ - కళ్యాణదుర్గం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉరవకొండలోని అంబేద్కర్ గురుకులం పాఠశాలలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై, టీబీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017,ఎఆర్టీ మందులు, ఏపీ ఎస్ ఏ సి ఎస్ యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ ,అలానే చెడు వ్యసనాలకు, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు చెబుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రీడ్స్ - కళ్యాణదుర్గం ప్రాజెక్ట్ మేనేజర్ మహేష్, ప్రిన్సిపాల్ జ్ఞాన ప్రసూన,వైస్ ప్రిన్సిపల్ మంజులదేవి,స్కూల్ సిబ్బంది,ఏ. న్.యం వరలక్ష్మి,రీడ్స్ సిబ్బంది షకీలా,రేణుక,రాజేశ్వరి, అనిత మరియు అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో పరిస్థితుల్లో పెల్లెటైజ్డ్ పిఎండిఎస్‌తో రైతుకు భరోసా





**అంకుశం న్యూస్‌అనంతపురం, సెప్టెంబర్ 21 :** అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలంలోని కోటంక గ్రామ పరిధిలో పర్యటించి 70 ఎకరాల పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ (గ్రాతీవ–వీశీఅంశీశీఅ ఐతీఎ ాశీఱఅస్ర) సిట్రస్ కాంపాక్ట్ బ్లాక్‌ను =మీూ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ (ఈవిసి) టి.విజయ్ కుమార్ ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్), జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, సిటీడఐఓ డిపిఎం వి.లక్ష్మానాయక్, తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పంటల పరిస్థితి, పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ ద్వారా సాగు చేస్తున్న విధానం, వర్షపాతం పరిస్థితులు మరియు భూమిలో తేమ నిల్వపై =మీూ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్, జిల్లా కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. ఎల్‌నినో పరిస్థితుల్లో తక్కువ వర్షపాతం ఉన్నప్పటికీ భూమిలో తేమను కాపాడుకుంటూ సాగును కొనసాగించేందుకు పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ ఉపయోగపడుతున్న తీరును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా =మీూ ఈవిసి టి.విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల్లో తక్కువ వర్షపాతం ఉన్నప్పటికీ పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ ద్వారా సాగును కొనసాగించడం అభినందనీయమన్నారు. భూమిలో తేమను కాపాడుకుంటూ పంటల వైవిధ్యంతో రైతులు సాగును కొనసాగించాలని సూచించారు. ఇప్పుడున్న ప్రకృతి వ్యవసాయంతో రైతులు అధిక దిగుబడి పొందవచ్చన్నారు.
– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల్లో పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ తో రైతుకు భరోసా లభిస్తుందన్నారు. జిల్లాలో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ ద్వారా పంటల సాగు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిటీడఐఓ లక్ష్మనాయక్, ఎస్పిఎం డా.నవీన్, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, వ్యవసాయ శాఖ ఏడి వెంకట్ కుమార్, మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, ఉద్యాన అధికారి రత్న కుమార్, పశువైద్యాధికారి డా.రమేష్, ఏపిఓ ఓబన్న, ఎఫ్ఎంటి నందిని, ఏఈఓ సూర్య హరిబాబు, విఏఏ అశ్విని, ఏహెచ్ఏ, టెక్నికల్ అసిస్టెంట్లు మరియు =ఎంం సిబ్బంది, మాజీ సర్పంచ్ ఎర్రిస్వామి, రైతులు జయరాములు, సుబ్బయ్య, కృష్ణయ్య, మహిళా రైతులు మానస, నందిని , తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో ఘనంగా మహాకవి గురజాడ అప్పారావు 164వ జయంతి వేడుకలు
## పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

**అంకుశం న్యూస్ పుట్టపర్తి, సెప్టెంబర్ 21:** సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి పట్టణంలోని రెవెన్యూ భవన్, పీజీఆర్ఎస్ హాల్‌లో మహాకవి, నాటకకర్త, సంఘ సంస్కర్త గురజాడ వెంకట అప్పారావు గారి 164వ జయంతి వేడుకలు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్,పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, జాయింట్ కలెక్టర్ మౌర్య భారద్వాజ్, జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్యతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని గురజాడ అప్పారావు గారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు గురజాడ అప్పారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన తెలుగు సాహిత్యానికి, సామాజిక సంస్కరణలకు అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.
జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ... ఆధునిక తెలుగు సాహిత్యానికి గురజాడ దిశానిర్దేశం... గురజాడ వెంకట అప్పారావు గారు ఆధునిక తెలుగు సాహిత్యానికి దిశానిర్దేశం



చేసిన నవయుగ వైతాళికుడు, మహాకవి, నాటకకర్త మరియు గొప్ప సంఘ సంస్కర్తగా ప్రసిద్ధి చెందారు. పండితులకే పరిమితమైన గ్రాంథిక భాషకు బదులుగా సామాన్య ప్రజలు మాట్లాడే వాడుక భాషలో కూడా అత్యున్నత సాహిత్యాన్ని సృష్టించవచ్చని తన రచనల ద్వారా నిరూపించారు. ఆయన రచించిన 'కన్యాశుల్కం' తెలుగు సాహిత్య చరిత్రలో విశేష ప్రజాదరణ పొందిన సామాజిక నాటకంగా నిలిచింది. బాల్యవివాహాలు, కన్యాశుల్కం, వేశ్యావృత్తి వంటి ఆనాటి సామాజిక దురాచారాలను ఈ నాటకం ద్వారా ఆయన తీవ్రంగా విమర్శించారు. వాడుక భాషలో రచించిన ఈ నాటకం ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని కలిగించింది. అదేవిధంగా 'దేశమును ప్రేమించుమన్నా' గేయం ద్వారా దేశభక్తి, మానవతా విలువలు, ఐకమత్యం, పరోపకార భావాలను ప్రజల్లో పెంపొందించారు. దేశం అంటే కేవలం భూభాగం కాదని, దేశ ప్రజల సంక్షేమమే దేశాభివృద్ధికి మూలమని ఆయన సందేశం ఇచ్చారు. గురజాడ గారు 'ముత్యాల సరాలు' వంటి రచనల ద్వారా సరళమైన భాషలో సాహిత్యాన్ని ప్రజలకు చేరువ చేశారు. ఆయన రచించిన 'దిద్దుబాటు'ను తెలుగు సాహిత్యంలో తొలి ఆధునిక కథానికగా పరిగణిస్తారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య,డిఆర్‌డిఎ పిడి నరసయ్య,జిల్లా పర్యాటక నిర్వాహకుడు ప్రతాప్ రెడ్డి మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది

## 22 న నారా లోకేష్ పర్యటన విజయవంతం చేయండి!
### ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీ రామ్ పిలుపు...



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 21** ఈనెల 22 వతేది రాష్ట్ర ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాప్తాడు విచేస్తున్నారు ఆయన స్వర్గీయ పరిటాల రవీంద్ర గారు, అలానే మహానాయకుడు ఎన్టీఆర్ గారి విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్య అతిధి గా ప్రియతమ నేత, మాన్య శ్రీ నారా లోకేష్ గారు విచ్చేస్తున్నారు.
తేదీ: సెప్టెంబర్ 22 సమయం: ఉదయం 10:00 గంటలకు (లోకేష్ గారు 10:30 గంటలకు విచ్చేయుచున్నారు) వేదిక: రాప్తాడు ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గం పార్టీ శ్రేణులు, అభిమానులు అందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయవలసిందిగా నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీ రామ్ పిలుపు నిచ్చారు. ధర్మవరం నియోజకవర్గం నుండి తెలుగుదేశం మహిళలు, టీడీపీ కార్యకర్తలు అభిమానులు విశేషం గా పాల్గొనాలని నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి మరియూ రాష్ట్ర సీడ్స్ డైరెక్టర్ టీడీపీ నాయకులు కమతం కాటమయ్య, సందా రాఘవ, శ్రీ శైలం పురుషోత్తం గౌడ్, పరిసే సుధాకర్, నీలయ్య గారి ఫణి కుమార్, అంబటి సనత్ తదితరులు పిలుపు నిచ్చారు

## 24న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి
### రిటైర్డ్ వైద్యాధికారి ప్రసాద్

**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ సెప్టెంబర్ 21....** మండల కేంద్రంలో మార్కండేయ దేవాలయం పక్కన ఉన్న బండి పాలీ క్లినిక్ నందు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని 24 న నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ నేత్రాధికారి ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచితంగా చికిత్సలు నిర్వహిస్తామన్నారు. ఆపరేషన్ చేయవలసిన పేషెంట్లకు స్వయంగా పుష్పగిరి కంటి ఆసుపత్రి నందు ఆపరేషన్లు చేస్తామన్నారు. మండలంలోని 33 గ్రామాలు ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలకు పరీక్షలు చేస్తామన్నారు.

## సంచలన సాహితీవేత్త డాక్టర్ వి ఆర్ రాసాని :
## ఘనంగా హిందీ అనువాద పుస్తకాల ఆవిష్కరణ




**అంకుశం న్యూస్, తిరుపతి, సెప్టెంబర్ 21 :** ప్రముఖ కవి, కథ, నవల, నాటక రచయిత "కళారత్న" డా. వి. ఆర్. రాసాని విస్తృత పరిశోధన సాగిస్తున్న సంచలన సాహితీవేత్త అని పలువురు వక్తలు పేర్కొన్నారు. రాసాని రాసిన "ఆదియోధ" నవలను బెంగళూరుకు చెందిన సహాయ ఆచార్యులు డాక్టర్ వడ్డీ జగదీష్ హిందీలోకి అనువదించారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సెనేట్ హాల్ లో సోమవారం హిందీ అనువాద పుస్తకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ ఆదియోధతో బాటు రాసాని రాసిన సంచలనాత్మక నాటకం "పసుపుచీర" హిందీ అనువాదం "పీలీసాడీ" కూడా అవిష్కరించారు. దీన్ని ప్రసిద్ధ హిందీ అనువాదకులు దేవీప్రసాద్ మైలా అనువదించారు. ఒక రచయిత రాసిన రెండు అనువాద పుస్తకాలు ఒకే వేదిక మీద ఆవిష్కరించడం అరుదైన విషయమని పలువురు ప్రశంసించారు. ఎస్వీయూ హిందీ విభాగ అధ్యక్షులు ప్రొ. నారాయణ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథులుగా ఉపకులపతి ఆచార్య తాతా నర్సింగరావు, రిజిస్ట్రార్ ప్రొ. భూపతి నాయుడు, ప్రిన్సిపాల్ ప్రొ. సుధారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు రాసాని సాహిత్యకృషిని ప్రశంసించారు. అన్ని సాహిత్య ప్రక్రియల్లో అందెవేసిన చేయిగా, నాటకప్రయోక్తగా, నటుడిగా, గొప్ప పరిశోధకుడు, సాహిత్య విశ్లేషకుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, ఉత్తమ అధ్యాపకుడిగా రాసాని పేరు తెచ్చుకున్నారన్నారు. రాసాని ఇంతవరకు 200 కథలు,16 నవలలు, 30 నాటికలు, 8 నాటకాలు, 6 పరిశోధనా గ్రంథాలు, లోకూలు, రెండు జీవితచరిత్రలతో సహా, కాలమ్ రచనలు ఎన్నో చేశారన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ అనువాదకులు డాక్టర్ వడ్డీ జగదీష్, చెన్నైకి చెందిన ప్రొఫెసర్ జగదీశ్వర్ రెడ్డి, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, సాహితీవేత్తలు ప్రొఫెసర్ నాగోలు కృష్ణారెడ్డి, డాక్టర్ కొత్వాలు అమరేంద్ర, ఆకుల మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యేలు



**అంకుశం న్యూస్,రాప్తాడు,సెప్టెంబర్:21:** మంగళవారం రాప్తాడులో జరగనున్న నందమూరి తారక రామారావు,పరిటాల రవీంద్ర గార్ల కాంస్య విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ఐటీ,విద్యాశాఖ మంత్రి,టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ హాజరుకానున్న నేపథ్యంలో ఏర్పాట్లు పరిశీలించిన హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె పార్థసారథి, రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ, జోనల్ ఇంచార్జ్ రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి,సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు,మడకరశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,ధర్మవరం టిడిపి ఇంచార్జి పరిటాల శ్రీరామ్.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 25న జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

**అక్టోబర్ 05 తేదీ మాప్ అప్ రోజున ఆల్బెండజోల్ మాత్రను చప్పరించి, మింగేలా చర్యలు తీసుకోవాలి**

**జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్**



**అంకుశం న్యూస్‌అనంతపురము, సెప్టెంబర్ 21:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో– పిల్లలకు చదువుతోపాటు మంచి ఆరోగ్యం కూడా చాలా అవసరం అని, విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండడం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 25న చేపట్టిన జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమమును జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పేర్కొన్నారు. – లిసోమవారం అనంతపురము కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ నందు ఈ సెప్టెంబర్ నెల 25న జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమం (నేషనల్ డీ వార్మింగ్ డే) నిర్వహణపై సంబంధిత అధికారులతో జేసి సమన్వయ సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సంబంధిత బ్యానర్ ను, గోడ పత్రికలన డిఆర్ఓ ఎ.మలోల, డిఎంహెచ్ఓ డా.కె.వెంకటేశ్వర్లు, తదితర అధికారులతో కలిసి జేసీ విడుదల చేశారు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం రోజున ఏదేని కారణం చేత డీ–వార్మింగ్ చేయబడని పిల్లలకు మరలా అక్టోబర్ 05న మాప్ అప్ రోజున ఆల్బెండజోల్ మాత్రను చప్పరించి, మింగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం నందు జడ్పీ సీఈవో విజయ లక్ష్మి, డీఈఓ అయూబ్ హుస్సేన్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి సి.సాజిదా బేగం, ఆర్బీఎస్కే ప్రోగ్రాం ఆఫీసర్ డా.విష్ణుమూర్తి, మేనేజర్ రజిత, డివిఈఓ గురవయ్య, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆర్ఐఓ వెంకట రమణ నాయక్, సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం పోలీసులకు నూతన మొబైల్ ఫోరెన్సిక్ యూనిట్ వాహనం
### నేర స్థలంలోనే శాస్త్రీయఆధారాలకు సేకరణ



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 21** అనంతపురం జిల్లాకు కేటాయించిన నూతన మొబైల్ ఫోరెన్సిక్ యూనిట్ వాహనాన్ని లిజిల్లా ఎస్పీ పి. జగదీష్, ఈరోజు డీపీఓ ఆవరణలో పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనంలో అందుబాటులో ఉన్న ఫోరెన్సిక్ పరికరాలు, వాటి వినియోగం, నేరస్థలాల్లో చేపట్టాల్సిన శాస్త్రీయ ఆధారాల సేకరణ విధానాలపై పోలీసు అధికారులతో చర్చించారు.

**నేరస్థలానికే వెళ్లి ఆధారాల సేకరణ**

నేరం జరిగిన ప్రదేశానికి మొబైల్ ఫోరెన్సిక్ యూనిట్‌ను తరలించి, అక్కడే ఆధారాలను గుర్తించడం, ఫొటోగ్రఫీ, వీడియో డాక్యుమెంటేషన్, శాస్త్రీయ పద్ధతుల్లో ఆధారాల సేకరణ చేపట్టేందుకు ఈ వాహనం ఉపయోగపడుతుంది. హత్యలు, అనుమానాస్పద మరణాలు, దోపిడీలు, దొంగతనాలు తదితర తీవ్రమైన నేరాల్లో లభించే వేలిముద్రలు, రక్తపు మరకలు, జీవ సంబంధిత ఆధారాలు, వెంట్రుకలు, ఫైబర్లు, ఇతర భౌతిక ఆధారాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించేందుకు ఇది దోహదపడుతుంది.

**ఆధారాల భద్రతకు ప్రాధాన్యత**

సేకరించిన ప్రతి ఆధారాన్ని సరైన పద్ధతిలో ప్యాకింగ్, లేబులింగ్, సీలింగ్, భద్రపరచడం వంటి ప్రక్రియలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ఆధారాలు సేకరించినప్పటి నుంచి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు చేరే వరకు వాటి చైన్ ఆఫ్ కస్టడీలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

**శాస్త్రీయ ఆధారాలతో నేర పరిశోధన**

నేర పరిశోధనలో శాస్త్రీయ ఆధారాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ఆధారాలను శాస్త్రీయంగా సేకరించి, భద్రపరిచి, ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపించడం ద్వారా నేర పరిశోధనను మరింత పటిష్టం చేయవచ్చని తెలిపారు. నేరస్థలంలో లభించే ప్రతి ఆధారాన్ని కీలకంగా పరిగణించి, నిర్దేశిత ఫోరెన్సిక్ విధివిధానాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ జగదీష్ సూచించారు. జిల్లా ఎస్పీ జగదీష్ తో పాటు డీఎస్పీలు ఎం.చంద్రశేఖర్ , శివప్రసాద్ ... సి.ఐ లు క్రాంతికుమార్, ధరణీకిశోర్, వలీ బాషా, శివశంకర్ నాయక్ , ఆర్ ఐ లు పవన్ కుమార్ , మధు మరియు క్లూస్ టీం అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో ఆకస్మిక తనిఖీ....
### అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్...



**అంకుశం న్యూస్,అనంతపురం,సెప్టెంబర్ : 21** అన్ని వార్డులు, ఓపి విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే ఓపి సేవల్లో హెచ్ఓడిలు లేకపోవడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి అసంతృప్తి ఇదే అంశంపై సూపరింటెండెంట్ ను వివరణ కోరిన ఎమ్మెల్యే దగ్గుపాటి గతం కంటే ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగ్గా ఉన్నాయి.ఎమ్మెల్యే దగ్గుపాటి 560 పడకల ఆసుపత్రిగా మాత్రమే ఇక్కడ ఉంది. కానీ ఇన్ పేషెంట్లు 1200 మంది వరకు ఉంటున్నారు, అవుట్ పేషెంట్లు 2000 నుంచి 2300 వరకు ఉన్నారు అందుకు అనుగుణంగా వైద్య సౌకర్యాలు వైద్యులు సిబ్బంది కావాలి ఇది అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాము ఆసుపత్రిలో పారిశుద్ధ్యం పై తరచుగా ఫిర్యాదులు వస్తున్నాయి సిబ్బంది కొరత వల్ల ఇలాంటి పరిస్థితి వస్తోందని చెబుతున్నారు.ఈ సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తాం గత ఐదేళ్లలో ప్రభుత్వ ఆసుపత్రిని పట్టించుకున్న దాఖలాలు లేవు మేము వచ్చాక ప్రభుత్వ నిధులతో పాటు సిఎస్ఆర్ ఫండ్ తో అనేక కార్యక్రమాలు చేశాం ఇక్కడ ఏర్పాటుచేసిన మదర్ మిల్క్ బ్యాంక్ రాష్ట్రంలోని అగ్రగామిగా ఉంది త్వరలోనే ఇక్కడ అన్ని సమస్యలను పరిష్కరిస్తాం. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్.